క్లుప్తంగా

నేడు విద్యుత్ సరఫరా నిలిపివేత

నల్లగొండ : పట్టణంలో ఆదివారం ఉదయం 10గంటల నుంచి మధ్యాహ్నం 3గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్లు విద్యుత్ ఏడీఈ వేణుగోపాలచార్యులు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. స్థానికంగా మిర్యాలగూడరోడ్డు, ప్రకాశంబజార్, మాన్యంచెల్క ప్రాంతాలలో 11 కేవీ లైన్ మరమ్మతులు జరుగుతున్న కారణంగా విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు ఆయన తెలిపారు. అందుకు వినియోగదారులు సహకరించాలని కోరారు.

టీఎంఎస్‌టీఎఫ్ ఉపాధ్యక్షుడిగా సత్యనారాయణ ఎన్నిక



శాలిగౌరారం : మండలంలోని వల్లాల గ్రామంలో గల ప్రభుత్వ మోడల్‌స్కూల్ ఆంగ్ల ఉపాధ్యాయుడు చిత్తలూరి సత్యనారాయణ తెలంగాణ మోడల్‌స్కూల్ ఉపాధ్యాయ ఫెడరేషన్ (టీఎంఎస్‌టీఎఫ్) జిల్లా ఉపాధ్యక్షుడిగా ఎన్నికయ్యారు. శనివారం స్థానిక పాఠశాలలో ఆయన మాట్లాడారు. సత్యనారాయణకు మోడల్‌స్కూల్ ప్రిన్సిపాల్ కృష్ణమోహన్, ఉపాధ్యాయులు అభినందనలు తెలిపారు.

న్యాయ సలహాదారుడిగా గణేష్



నియామక పత్రం అందజేస్తున్న ప్రవీణ్‌కుమార్

చిట్యాల : మండలంలోని పెద్ద కాపర్తి గ్రామానికి చెందిన చేకూరి గణేష్‌ను సమాచార హక్కు చట్టం ఆక్టివిస్ట్ సొసైటీ జిల్లా న్యాయ సలహాదారుడిగా నియమిస్తూ ఆ సొసైటీ స్టేట్ ప్రెసిడెంట్ పటోళ్ల ప్రవీణ్‌కుమార్ శనివారం నియామక పత్రం అందజేశారు. ఈ సందర్భంగా గణేష్ మాట్లాడుతూ.. సమాచార హక్కు చట్టంపై ప్రజల్లో అవగాహన కల్పించేందుకు గాను కృషి చేస్తానన్నారు.

భూ నిర్వాసితుల నిరసన



నిరసన తెలుపుతున్న నిర్వాసితులు

మర్రిగూడ : శివన్నగూడెం రిజర్వాయర్ పరిధిలోని భూ నిర్వాసితులందరికీ ఆర్‌అండ్‌ఆర్ ప్యాకేజీతో పాటు ఇళ్ల స్థలాలు కేటాయించి పునరావాసం కల్పించాలని నర్సిరెడ్డిగూడెం గ్రామ నిర్వాసితులు శనివారం నిరసన వ్యక్తం చేశారు. తమకు పూర్తిస్థాయిలో న్యాయం చేసిన తరువాతే గ్రామం విడిచి వెళ్తామని వాహనాలను అడ్డుకున్నారు. దీంతో కాంట్రాక్టర్ చేసేదేమి లేక వాహనాలను నిలిపివేయడంతో పనులు నిలిచిపోయాయి.

డ్రగ్స్ నిర్మూలనే లక్ష్యంగా పోరాడాలి



డ్రగ్స్ నిర్మూలన ప్రచార క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న డీవైఎఫ్ఐ నాయకులు

శాలిగౌరారం : డ్రగ్స్ నిర్మూలనే లక్ష్యంగా యువత పోరాడాలని డీవైఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి గద్దపాటి సుధాకర్ అన్నారు. డ్రగ్స్ నిర్మూలన కోసం డీవైఎఫ్ఐ ఆధ్వర్యంలో 'సే నో టూ డ్రగ్స్'అనే ప్రచారంతో రూపొందించిన క్యాలెండర్లను శనివారం మండల కేంద్రంలో ఆయన ఆవిష్కరించి మాట్లాడారు. కార్యక్రమంలో డీవైఎఫ్ఐ మండల కార్యదర్శి బట్ట సైదులు, నాయకులు గంట మల్లేష్, చలకాని మల్లయ్య, కుమార్ పాల్గొన్నారు.

సమ్మె కరపత్రాల విడుదల



సమ్మె కరపత్రాలు విడుదల చేస్తున్న కార్మికులు

రామగిరి(నల్లగొండ) : ఆర్టీసీ జేఏసీ ఆధ్వర్యంలో త్వరలో చేపట్టే సమ్మెకు కార్మికులు అంతా సిద్ధంగా ఉన్నామని రాష్ట్ర జేఏసీ నాయకుడు బాసాని వెంకటయ్య, కేఎస్ రెడ్డి అన్నారు. శనివారం నల్లగొండ ఆర్టీసీ డిపో ఎదుట నిర్వహించిన గేట్ మీటింగ్‌లో ఆయన కార్మికులతో కలిసి సమ్మె కరపత్రాలను విడుదల చేశారు. కార్యక్రమంలో జిల్లా నాయకులు ఎస్ఆర్‌సీ రాజు, ఏఎల్ స్వామి, ఏ.సత్తయ్య, కెవిఎల్‌రెడ్డి, బి.లింగయ్య, ఏ.శ్రీనివాస్ పాల్గొన్నారు.

లక్ష్మీనరసింహస్వామి కల్యాణోత్సవం

మర్రిగూడ : మండలంలోని సరంపేటలో గల శ్రీస్తంభగిరి లక్ష్మీనరసింహస్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా శనివారం స్వామివారి కల్యాణోత్సవాన్ని నిర్వహించారు. ఆయా గ్రామాల ప్రజలు అధిక సంఖ్యలో హాజరై స్వామివారిని దర్శించుకొని పూజలు చేశారు. అనంతరం మునగాల సుమన నరేందర్‌రావు అన్నదానం నిర్వహించారు. కార్యక్రమంలో దేవాలయ ధర్మకర్త మారేపల్లి నరసింహాచార్యులు, పూజారి మారేపల్లి వెంకటాచార్యులు భక్తులు తదితరులు పాల్గొన్నారు.

యువత క్రీడా స్ఫూర్తిని అలవర్చుకోవాలి



నల్లగొండ : విజేతలకు బహుమతి అందజేస్తున్న డీఎస్పీ శివరాంరెడ్డి

నల్లగొండ : యువత క్రీడా స్ఫూర్తిని అలవర్చుకోవాలని నల్లగొండ డీఎస్పీ కె.శివరాంరెడ్డి అన్నారు. మిషన్ పరివర్తన్- యువతేజం కార్యక్రమంలో భాగంగా పట్టణంలోని ప్రతీక్‌రెడ్డి కళాశాలలో నిర్వహించిన కబడ్డీ పోటీల్లో విజేతలకు శనివారం ఆయన బహుమతులు అందజేసి మాట్లాడారు. క్రీడలతో మానసిక ఉల్లాసం కలుగుతుందన్నారు. యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉండడానికి అవకాశం ఉంటుందన్నారు. కబడ్డీ ఫైనల్‌లో విజేతలైన ఓల్డ్ సిటీబాయ్స్ టీంకు మొదటి బహుమతి, రెండో బహుమతిని కేపీఎం బాయ్స్, 3వ బహుమతి కతాల్‌గూడ టీమ్‌కు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో వన్‌టౌన్ ఇన్‌స్పెక్టర్ రాజశేఖర్‌రెడ్డి, ఎస్ఐలు శంకర్, సందీప్, సైదులు, వెంకటయ్య, సిబ్బంది షకీల్, శ్రీకాంత్, ఫిజికల్ కోచ్‌లు గిరిబాబు, సత్యనారాయణ పాల్గొన్నారు.

తిప్పర్తి : మండల కేంద్రంలోని ఉన్నత పాఠశాలలో మిషన్ పరివర్తన్ - యువతేజ కార్యక్రమంలో భాగంగా రెండు రోజులుగా నిర్వహిస్తున్న కబడ్డీ పోటీల్లో గెలుపొందిన క్రీడాకారులకు నల్లగొండ డీఎస్పీ శివరాంరెడ్డి శనివారం బహుమతులు అందజేశారు. ప్రథమ బహుమతి పజ్జూరు టీంకు రూ.5వేలు, రెండో బహుమతి తిప్పర్తి జట్టుకు రూ.3వేలు, మూడో బహుమతి ఇందుర్లూర్ జట్టుకు రూ.1500లు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. గెలుపు ఓటములు సమానంగా స్వీకరించాలని, యువత క్రీడల పట్ల ఆసక్తి పెంచుకోవాలన్నారు. మత్తుపదార్థాల జోలికి వెళ్లకుండా జాగ్రత్తలు పాటించాలన్నారు. ఆయన వెంట శాలిగౌరారం సీఐ కొండల్‌రెడ్డి, తిప్పర్తి ఎస్ఐ సాయిప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

మర్రిగూడ : మండల కేంద్రంలోని జెడ్పీ ఉన్నత పాఠశాలలో మిషన్ పరివర్తన్- యువతేజం కార్యక్రమంలో భాగంగా నిర్వహించిన మండల స్థాయి క్రీడలు నిర్వహించారు. ఈ క్రీడల్లో గెలుపొందిన విజేతలకు శనివారం నాంపల్లి సీఐ అనంతుల నీవన్ కుమార్ బహుమతులు అందజేశారు. మొదటి బహుమతి ఖుదాబాక్షపల్లి-1, ద్వితీయ బహుమతి యరగండ్లపల్లి, తృతీయ బహుమతి ఖుదాబాక్షపల్లి-2 టీంలు గెలుపొందాయి. కార్యక్రమంలో ఎస్ఐ మునగాల కృష్ణారెడ్డి, హెచ్ఎం కళా శ్రీనివాస్, పీడీలు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



మునుగోడు : బహుమతి గెలుచుకున్న క్రీడాకారులను అభినందిస్తున్న పోలీసులు

మునుగోడు : మండల కేంద్రంలో పోలీసుల ఆధ్వర్యంలో మూడు రోజులుగా నిర్వహించిన మండల స్థాయి కబడ్డీ పోటీలు శనివారం ముగిశాయి. ఈ క్రీడల్లో మండలంలోని వివిధ గ్రామాల నుంచి మొత్తం 17జట్లు పాల్గొనగా అందులో ఊకొండి గ్రామానికి చెందిన జట్టు మొదటి బహుమతి గెలుచుకుంది. రెండో బహుమతి సింగారం, మూడో బహుమతి ఇప్పర్తి, పలివెల గ్రామాలు గెలుచుకున్నాయి. పోటీల్లో ప్రతిభ కనబర్చిన 10మంది క్రీడాకారులను ఎంపిక చేసి డివిజన్ స్థాయిలో జరిగే పోటీలకు పంపనున్నారు.

గీతా మందిరం వార్షిక బ్రహ్మోత్సవాలు



నకిరేకల్ : స్వామి వారి నుంచి ఆశీస్సులు తీసుకుంటున్న ఎమ్మెల్యే వేముల వీరేశం

నకిరేకల్ : పట్టణంలో గీతా మందిరం 27వ వార్షిక బ్రహ్మోత్సవాలు శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మందిరంలో భక్తులు లక్ష్మీ నారాయణ యజ్ఞం, పూర్ణాహుతి నిర్వహించారు. సద్గురు మళయాలస్వామి వారి విశేష పూజ, శ్రీమద్భగవద్గీత తృతీయ ఘట్టం, పారాయణం చేశారు. ఈ బ్రహ్మోత్సవాల్లో ఎమ్మెల్యే వేముల వీరేశం పాల్గొని స్వామివారి నుంచి ఆశీస్సులు తీసుకున్నారు. ఈ వేడుకల్లో ఆలయ చైర్మన్ పబ్బతి వెంకన్న, మాజీ చైర్‌పర్సన్ సోమ గీతా, ప్రతినిధులు మంచుకొండ సోమయ్య, వీర్లపాటి అంతయ్య, సోమా సక్కుబాయి, కొత్తురు వెంకటేశ్వర్లు, కూరెళ్ల వెంకన్న, గంజి మారయ్య, బచ్చు హనుమంతు, జానయ్య, జయమ్మ పాల్గొన్నారు.

మినీ స్టేడియం అభివృద్ధికి కృషి

పట్టణంలోని మినీ స్టేడియం అభివృద్ధి కోసం కృషిచేస్తానని ఎమ్మెల్యే వేముల వీరేశం అన్నారు. శనివారం మినీ స్టేడియంలో నూతనంగా నిర్మించిన క్రికెట్ నెట్‌ను ఆయన ప్రారంభించి మాట్లాడారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ చౌగోని రజితా శ్రీనివాస్‌గౌడ్, పీఏసీఎస్ చైర్మన్ నాగులంచ వెంకటేశ్వరరావు, కౌన్సిలర్లు గద్దం స్వామి, యాసారపు లక్ష్మీవెంకన్న, పోతుల సునీత రవి, రాచకొండ సునీల్‌గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

మృతుల కుటుంబాలకు పరామర్శ

కేతేపల్లి : మండల కేంద్రానికి చెందిన జటంగి లింగమ్మ, అవ్వారి ఆరోగ్యయ్య ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. శనివారం బాధిత కుటుంబాలను ఎమ్మెల్యే వీరేశం పరామర్శించారు. అనంతరం మృతుల చిత్రపటాలకు పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఆయన వెంట కాంగ్రెస్ మండల అధ్యక్షుడు కంపసాటి శ్రీనివాస్, నాయకులు జటంగి వెంకటనర్సయ్య, గుత్త మాధవరెడ్డి, కోట పుల్లయ్య, బీరం జాన్‌రెడ్డి, ఎ.నాగయ్య, ముత్తయ్య, ఆంధ్రయ్య, మంగమ్మ, వీరాచారి తదితరులు ఉన్నారు.

వైభవంగా లక్ష్మీనారాయణస్వామి కల్యాణం



ఆలయంలో పూజలు చేస్తున్న మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య తదితరులు

కట్టంగూర్ : మండల కేంద్రంలోని శ్రీలక్ష్మీనారాయణస్వామి ఆలయంలో స్వామివారి వార్షిక కల్యాణ మహోత్సవాలను శనివారం ఆలయ పూజారి రామడుగు శ్రీనివాసశర్మ ఆధ్వర్యంలో వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలో వార్షిక ఏకాదశి హోమం, పూర్ణాహుతి, ఎదుర్కోళ్లు స్వామివారి ఊరేగింపు, గరుడముద్ద, గోధూళి కార్యక్రమాలు చేపట్టారు. వేడుకల్లో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని కల్యాణాన్ని తిలకించారు. మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఆయన అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. వేడుకల్లో మాజీ జెడ్పీటీసీ తరాల బలరాములు, పెద్ది బాలనర్సింహ, చెవుగోని జనార్దన్, ఆలయ కమిటీ చైర్మన్ రెడ్డిపల్లి మనోహర్, కమిటీ సభ్యులు మీలా వేణుమాధవ్, కోమటి భాస్కర్, ఇల్లెందుల గోపి, ఓరుగంటి రమేష్, కడారు కృష్ణవేణి, మీలా పావని, కొత్త శోభ, పద్మ, జ్యోతి, అనూష భక్తులు పాల్గొన్నారు.

క్యాన్సర్‌పై ప్రతిఒక్కరికి అవగాహన అవసరం



అవగాహన సదస్సులో మాట్లాడుతున్న సీనియర్ సివిల్ జడ్జి కుమారి మంజుల సూర్యావర్

నకిరేకల్ : క్యాన్సర్‌పై ప్రతిఒక్కరికి అవగాహన అవసరమని, రాకుండా జాగ్రత్తలు పాటించాలని సీనియర్ సివిల్ జడ్జి కుమారి మంజుల సూర్యావర్ అన్నారు. శనివారం అంతర్ జాతీయ క్యాన్సర్ దినోత్సవాన్ని పురస్కరించుకుని పట్టణంలో మండల న్యాయసేవా సమితి ఆధ్వర్యంలో అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సదస్సులో ఆమె పాల్గొని మాట్లాడారు. బయటి పదార్థాలను ఎక్కువగా తినకూడదని, పండ్లు, కూరగాయలను శుభ్రం చేసి తీసుకోవాలని సూచించారు. మొబైల్స్ ద్వారా రేడియేషన్ వస్తుందని, దానికి దూరంగా ఉండాలని అన్నారు. కార్యక్రమంలో స్థానిక ఏరియా ఆసుపత్రి డాక్టర్ శోభారెడ్డి, మున్సిపల్ కమిషనర్ బాలయ్య, న్యాయవాదులు ప్రకాష్‌రావు, చెవుగోని నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.

'అలనాటి జ్ఞాపకాలు' పాట విడుదల



పాట పత్రికను ఆవిష్కరిస్తున్న ఉపాధ్యాయులు

మర్రిగూడ : మండలంలోని శివన్నగూడ హైస్కూల్ పూర్వ విద్యార్థి బల్లెం బెన్నీ రచించి పాడిన 'అలనాటి జ్ఞాపకాలు'పాటను శనివారం ఆ పాఠశాల హెచ్ఎం శారదా విడుదల చేశారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ లపంగి వజ్రమ్మ, మాజీ సర్పంచ్ చిట్యాల సబితా యాదగిరిరెడ్డి, మాజీ ఎంపీటీసీ దాసరి మమత గోపాల్, చిరప్రగడ ఆనందరావు, భిక్షమయ్య, రుక్కమ్మ, శ్రీనివాస్ పాల్గొన్నారు.

30ఏళ్ల ఎస్సీ వర్గీకరణ పోరాటానికి న్యాయం



సమావేశంలో మాట్లాడుతున్న కొండేటి మల్లయ్య

నల్లగొండ : 30ఏళ్ల ఎస్సీ వర్గీకరణ పోరాటానికి కాంగ్రెస్ పార్టీతో న్యాయం జరిగిందని టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కొండేటి మల్లయ్య అన్నారు. శనివారం పట్టణంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఎస్సీ వర్గీకరణపై సుప్రీం కోర్టు ఇచ్చిన తీర్పును అమలు చేస్తామని సీఎం రేవంత్‌రెడ్డి అసెంబ్లీలో ప్రకటన చేసి మాట నిలబెట్టుకున్నారని అన్నారు. వర్గీకరణపై నలుగురు మంత్రులతో కమిటీ, హైకోర్టు జడ్జి షమీమ్‌అక్తర్‌తో ఏకసభ్య కమిషన్ వేసిందని తెలిపారు. కమిషన్ రిపోర్ట్ ఇచ్చిన వెంటనే ఈ నెల 4న ఎస్సీ వర్గీకరణకు అసెంబ్లీలో ఆమోదం తెలిపి సీఎం రేవంత్‌రెడ్డి ఇచ్చిన మాట నిలబెట్టుకున్నారని అన్నారు. రాష్ట్రంలో మొట్టమొదట ఎస్సీ వర్గీకరణ అమలు చేసి సీఎం రేవంత్‌రెడ్డి ఇతర రాష్ట్రాలకు ఆదర్శంగా నిలిచారని అన్నారు. సమావేశంలో డీసీసీ ప్రధాన కార్యదర్శి అల్లంపల్లి జానయ్య, కాంగ్రెస్ ఎస్సీ సెల్ ఉమ్మడి జిల్లా మాజీ అధ్యక్షుడు పెరిక వెంకటేశ్వర్లు, తొలకొప్పుల గిరి, నాగార్జున సాగర్ నియోజకవర్గ నాయకుడు నకరేకంటి సైదులు, కొండ భాస్కర్, కొండేటి శంకర్ ఉన్నారు.

ధర్నాను జయప్రదం చేయాలి



మాట్లాడుతున్న ముదిరెడ్డి సుధాకర్‌రెడ్డి

తిప్పర్తి : కార్మిక, కర్షక, శ్రామికులకు వ్యతిరేకంగా ప్రవేశపెట్టిన కేంద్ర బడ్జెట్‌కు నిరసగా ఈ నెల 10న హైదరాబాద్‌లోని ఇందిరాపార్కు వద్ద జరిగే ధర్నాను జయప్రదం చేయాలని తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర నాయకుడు ముదిరెడ్డి సుధాకర్‌రెడ్డి అన్నారు. శనివారం మండల కేంద్రంలోని నర్ర రాఘవరెడ్డి భవనంలో నిర్వహించిన సీపీఎం మండల కమిటీ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. 2025-26 సంవత్సరానికి గాను కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ శ్రామికులు, కర్షకులకు వ్యతిరేకంగా ఉందన్నారు. కార్పొరేట్ సంస్థలకు అనుకూలంగా బడ్జెట్ ఉందన్నారు. కార్యక్రమంలో సీపీఎం నాయకులు నన్నూరి వెంకటరమణారెడ్డి, మన్నేం భిక్షం, గణేష్, సైదులు, ఉమ, ఆకిటి లింగయ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.

పెండింగ్ సమస్యలు వెంటనే పరిష్కరించాలి



పెన్షనర్లను సన్మానిస్తున్న సంఘం నాయకులు

నల్లగొండ టౌన్ : రిటైర్డ్ ఉద్యోగుల పెండింగ్ సమస్యలను వెంటనే పరిష్కరించాలని ఆ సంఘం జిల్లా అసోసియేట్ అధ్యక్షుడు బి.మోహన్‌రావు అన్నారు. శనివారం పట్టణంలోని పెన్షనర్స్ భవన్‌లో జరిగిన మండల శాఖ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. పెన్షనర్లకు పెండింగ్‌లో ఉన్న నాలుగు డీఆర్‌లు, నగదు రహిత వైద్యం, పీఆర్సీ అమలు, ఇతర అపరిష్కృత సమస్యలను ప్రభుత్వం వెంటనే అమలు చేయాలని కోరారు. అనంతరం 30మంది పెన్షనర్ల జన్మదినం సందర్భంగా వారిని సన్మానించి బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో సంఘం మండల శాఖ అధ్యక్ష, కార్యదర్శులు గజవెల్లి సత్యం, యాదవాసుదేవ్, ఎస్.ఆంజనేయులు, జెల్లా పుల్లయ్య, గోపాల్‌రెడ్డి, టి.రమేష్, ఎస్ఎస్. రవిప్రసాదరావు, మహేశ్వర్, రఘునాథం, ఎండీ. ఆజంఅలీ, వెంకటయ్య, బాలరాజు, ముత్యాల కృష్ణయ్య, కత్తుల శంకర్, టి.ప్రకాష్, వెంగళరావు, ఆశయ్య తదితరులు పాల్గొన్నారు.

వసతిగృహ సంక్షేమ సంఘం క్యాలెండర్ ఆవిష్కరణ



క్యాలెండర్ ఆవిష్కరిస్తున్న కలెక్టర్ ఇలా త్రిపాఠి, ఉద్యోగులు

నల్లగొండ టౌన్ : వసతిగృహ సంక్షేమ అధికారుల సంఘం ఆధ్వర్యంలో రూపొందించిన క్యాలెండర్‌ను శనివారం పట్టణంలోని ఉదయాదిత్య భవన్‌లో కలెక్టర్ ఇలా త్రిపాఠి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు. ఉద్యోగులు ప్రజా సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు చేరువయ్యేలా చూడడంలో ముందుండాలన్నారు. కార్యక్రమంలో టీఎన్జీఓ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు నాగిళ్ల మురళి, శేఖర్‌రెడ్డి, వసతిగృహ సంక్షేమ అధికారుల సంఘం జిల్లా అధ్యక్షుడు బి.రణదీవే, కార్యదర్శి ఎ.సత్యనారాయణ, జిల్లా గిరిజన అభివృద్ధి అధికారి రాజ్‌కుమార్, బీసీ అభివృద్ధి జిల్లా అధికారి కాజా నజీమ్ అలీ అప్సర్, నాయకులు లక్ష్మణ్, వెంకటేశ్వర్లు, గామయ్య, యాదయ్య, రమ్యసుధా, లింగయ్య, నర్సింగరాజు, బాలకృష్ణ, యాదగిరి, రామకృష్ణారెడ్డి, సైదులు, సునీత, కరుణశ్రీ, సుమలత, జ్యోతి, కమల, నుస్రత్ అలీ, శ్రీనివాసరెడ్డి, లక్ష్మయ్య, శేఖర్‌రెడ్డి, వీరాంజనేయులు, సుమన్ పాల్గొన్నారు.

ఢిల్లీ ఎన్నికల్లో బీజేపీ విజయంపై సంబరాలు



నల్లగొండ టూటౌన్ : సంబరాలు చేసుకుంటున్న బీజేపీ నాయకులు

నల్లగొండ టూటౌన్ : ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ విజయం సాధించడం పట్ల పట్టణంలోని బీజేపీ కార్యాలయంలో శనివారం విజయోత్సవ సంబరాలు నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ శ్రేణులు బాణసంచా పేల్చి స్వీట్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వీరెల్లి చంద్రశేఖర్, నూకల వెంకటనారాయణరెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి పోతేపాక లింగస్వామి, ఓబీసీ మోర్చ రాష్ట్ర అధికార ప్రతినిధి పాలకూరి రవిగౌడ్, నాయకులు కంచర్ల విద్యాసాగర్‌రెడ్డి, బిపంగి జగ్జీవన్‌రామ్, దాసోజు యాదగిరి, ఆచారి, రమణ, నరసింహ, గుగులోతు తార, దేవి పాల్గొన్నారు.

నకిరేకల్ : ఢిల్లీ ఎన్నికల్లో బీజేపీ విజయం సాధించడం పట్ల పట్టణంలో బీజేపీ మండల కమిటీ ఆధ్వర్యంలో శనివారం రాత్రి విజయోత్స సంబరాలు జరుపుకున్నారు. బాణసంచా పేల్చి స్వీట్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు బుడిగె సైదులు, నాయకులు గర్రె మురళీమోహన్, యానాల శ్రీనివాస్‌రెడ్డి, గుడుగుంట్ల సాయన్న, చినేని జాని, చనగాని రాములు, వంగూరి సైదులు, కొల్లు శివశంకర్, రాచూరి శేఖర్, ఉప్పల నాగరాజు, కనుకుల శంకర్‌రెడ్డి, నాగరాజు, విక్రంరెడ్డి, నర్సింగ్ సుధాకర్, శ్రీను, వేణు తదితరులు పాల్గొన్నారు.

మర్రిగూడ : ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ ఘన విజయం సాధించడం పట్ల శనివారం మండల కేంద్రంలో బీజేపీ నాయకులు బాణసంచా పేల్చి, స్వీట్లు పంచి సంబరాలు నిర్వహించారు. ఈ సందర్భంగా బీజేపీ మండల అధ్యక్షుడు ఇస్లావత్ రాజేందర్ మాట్లాడారు. కార్యక్రమంలో రాష్ట్ర కిసాన్‌సెల్ అధికార ప్రతినిధి యాస అమరేందర్‌రెడ్డి, జిల్లా ఓబీసీ మోర్చ అధ్యక్షుడు పిట్టల శ్రీనివాస్, నాయకులు యాస అశోక్‌రెడ్డి, రవీందర్‌రెడ్డి, పందుల రాములుగౌడ్, శ్రీనివాస్‌రావు, గ్యార యాదగిరి, పగడాల నగేష్, వెంకటేష్, రమేష్ పాల్గొన్నారు.

చిట్యాల : ఢిల్లీ శాసనసభకు జరిగిన ఎన్నికల ఫలితాల్లో బీజేపీ ఘన విజయం సాధించడాన్ని హర్షిస్తూ పట్టణంలో ఆ పార్టీ పట్టణ అధ్యక్షుడు గుండాల నరేష్‌గౌడ్ ఆధ్వర్యంలో శనివారం విజయోత్సవ వేడుకలు నిర్వహించారు. అనంతరం పార్టీ నాయకులు స్వీట్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు చికిలంమెట్ల అశోక్, పల్లె వెంకన్నగౌడ్, బానుక ఉదయ్, దేరవపల్లి సురేందర్ రెడ్డి, కందాటి చంద్రారెడ్డి, అక్కెనపల్లి సైదులు, కన్నబోయిన మురళి తదితరులు పాల్గొన్నారు.

చండూరు : ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ విజయం సాధించడంపై మండల కేంద్రంలో బీజేపీ మండల, మున్సిపల్ అధ్యక్షుడు ముదిగొండ ఆంజనేయులు, పందుల సత్యంగౌడ్ ఆధ్వర్యంలో విజయోత్సవ సంబరాలు నిర్వహించారు. కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర నాయకుడు కోమటి వీరేశం, జిల్లా కౌన్సిల్ సభ్యుడు నకిరేకంటి లింగస్వామి, ఎస్సీ మోర్చ జిల్లా ప్రధాన కార్యదర్శి అన్నెపర్తి యాదగిరి, బోడ ఆంజనేయులు, రావిరాల శ్రీను, తడకమల్ల శ్రీధర్, ఇరిగి ఆంజనేయులు, సోమ శంకర్, మండల ఉపాధ్యక్షుడు జెట్టి యాదయ్య, నలపరాజు యాదగిరి, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

శాలిగౌరారం : ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ విజయం సాధించడం పట్ల మండల కేంద్రంలో శనివారం రాత్రి ఆ పార్టీ నాయకులు బాణసంచా కాల్చి, స్వీట్లు పంచి సంబరాలు జరుపుకున్నారు. కార్యక్రమంలో పార్టీ సూర్యాపేట జిల్లా కౌన్సిల్ మెంబర్ జమ్ము రమేశ్, మండల అధ్యక్షుడు తోట వినోద్‌కుమార్, నాయకులు బోడ రాజు, తుల వెంకటేశ్వర్లు, షేక్ సయ్యద్, బండారు లక్ష్మయ్య, చెలకాని పరమేశ్, రమేశ్, అంజయ్య పాల్గొన్నారు.

పవర్‌లూమ్స్‌ను తొలగించాలని వినతి

నకిరేకల్ : అనుమతులు లేకుండా కాలనీలో ఇళ్ల మధ్య నిర్వహిస్తున్న పవర్‌లూమ్స్‌పై చర్యలు తీసుకోవాలని కోరుతూ పట్టణంలోని రంగారెడ్డినగర్ కాలనీవాసులు శనివారం సీఐ రాజశేఖర్‌కు వినతిపత్రం అందజేశారు. అనంతరం వారు మాట్లాడారు. రంగారెడ్డినగర్‌లోని చిట్టిప్రోలు బాలకృష్ణ ఇళ్ల మధ్య పవర్‌లూమ్స్ నిర్వహిస్తున్నాడని, వాటినుంచి వచ్చే శబ్దంతో ఇబ్బందులు పడుతున్నామని వాపోయారు. ఈ విషయంపై కాలుష్య బోర్డు, విద్యుత్ అధికారులకు, మున్సిఫ్ కార్యాలయంలో కూడా వినతిపత్రాలు అందజేయనున్నట్లు తెలిపారు. వినతిపత్రం అందించిన వారిలో అంజిరెడ్డి, అశోక్‌రెడ్డి, నరేందర్‌రెడ్డి, యాదగిరెడ్డి, జానకీరెడ్డి, లలిత, కృష్ణారెడ్డి, పద్మ, లక్ష్మి, కల్యాణి, రవికుమార్, రంగారెడ్డి, విజయ్, శ్రీలత, శేఖర్, శ్రీనివాస్‌రెడ్డి, అండాలు, తదితరులు ఉన్నారు.

విప్లవ శ్రేణులందరూ ఐక్యం కావాలి

నకిరేకల్ : బలమైన విప్లవోద్యమాన్ని నిర్మాణం చేయాలంటే విప్లవ శ్రేణులందరూ ఐక్యం కావాలని సీపీఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ రాష్ట్ర నాయకుడు ఎం.డేవిడ్‌కుమార్ అన్నారు. శనివారం పట్టణంలోని పార్టీ కార్యాలయంలో విప్లవోద్యమంలో క్రియాశీలకంగా పనిచేసిన నాయకుడు గజ్జి రవి ఆయన సమక్షంలో న్యూడెమోక్రసీలో చేరారు. కార్యక్రమంలో పార్టీ జిల్లా కార్యదర్శి సాగర్, ఏఐకేఎంఎస్ జిల్లా కార్యదర్శి అంబటి చిరంజీవి, నాయకులు నగేష్, ఉపేంద్ర, వెంకటేశ్వర్లు, సైదులు పాల్గొన్నారు.

పాఠశాలల్లో ఘనంగా స్వపరిపాలన దినోత్సవం



నల్లగొండ : శ్రీచైతన్య పాఠశాలలో పాల్గొన్న విద్యార్థులు, ఉపాధ్యాయులు



నకిరేకల్ : జెడ్పీ హైస్కూల్‌లో..

నల్లగొండ : పట్టణంలోని సాగర్ ఎక్స్‌రోడ్డులో గల శ్రీ చైతన్య పాఠశాలలో శనివారం ఘనంగా స్వపరిపాలన దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు అధికారులు, రాజకీయ నాయకుల వేషధారణలతో అలరించారు. కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్లు సీహెచ్.యాదయ్య, యాస శ్రీనివాస్‌రెడ్డి, గడ్డం త్రిమూర్తి, కె.నాగేశ్వర్‌రావు, ఎం.ఉమారెడ్డి, ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.



నల్లగొండ టౌన్ : న్యూస్ స్కూల్‌లో..



చండూరు గాంధీజీ పాఠశాలలో..

నల్లగొండ టౌన్ : పట్టణంలోని న్యూస్ స్కూల్‌లో స్వపరిపాలన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు ఉపాధ్యాయులుగా మారి తోటి విద్యార్థులకు పాఠాలు బోధించారు. అనంతరం విజేతలకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో పాఠశాల చైర్మన్ గంట్ల అనంతరెడ్డి, హెడ్ మిస్ట్రెస్ గంట్ల పద్మ, ప్రిన్సిపాల్ అలుగుబెల్లి తిరుమల్‌రెడ్డి, అలుగుబెల్లి స్పందన, పర్వత్‌రెడ్డి, ఫాతిమా, జగన్‌రెడ్డి, నగేష్, స్వామి, లక్ష్మణ్, సతీష్, ఉపాధ్యాయులు, విద్యార్థులు ఉన్నారు.

నకిరేకల్ : పట్టణంలోని జెడ్పీహైస్కూల్‌లో శనివారం స్వపరిపాలన దినోత్సవాన్ని జరుపుకున్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు ఉపాధ్యాయులుగా మారి తోటి విద్యార్థులకు పాఠాలు బోధించారు. కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం రాములు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

గోదావరిగూడెంలో..

తిప్పర్తి : మండలంలోని గోదావరిగూడెం ప్రాథమికోన్నత పాఠశాలలో శనివారం స్వపరిపాలన దినోత్సవాన్ని జరుపుకున్నారు. కార్యక్రమంలో మండల విద్యాధికారి నర్సింహానాయక్, హెచ్ఎం కల్పన, ఉపాధ్యాయులు బ్రహ్మచారి, మల్లిఖార్జున్, సీఆర్‌పీ కొండయ్య తదితరులు పాల్గొన్నారు.

వెలిమినేడులో..

చిట్యాల : మండలంలోని వెలిమినేడు ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలోని విద్యార్థులు శనివారం స్వపరిపాలన దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు తోటి విద్యార్థులకు పాఠాలు బోధించారు. అనంతరం ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు పాఠశాల హెచ్ఎం పి.శ్రీనివాస్ బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మన్ మేడి ఎల్లమ్మ, ఉపాధ్యాయులు విజయలక్ష్మి, శ్రీధర్, వనజ, చంద్రకళ పాల్గొన్నారు.

గాంధీజీ విద్యాసంస్థల్లో..

చండూరు : పట్టణంలోని గాంధీజీ విద్యాసంస్థలలో స్వపరిపాలన దినోత్సవాన్ని శనివారం ఘనంగా నిర్వహించారు. అనంతరం ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ డాక్టర్ కోడి శ్రీనివాసులు, గాంధీజీ విద్యాసంస్థల డైరెక్టర్ సరికొండ వెంకన్న, ప్రిన్సిపాల్ సత్యనారాయణమూర్తి, పులిపాటి రాధిక, కృష్ణయ్య పాల్గొన్నారు.



చిట్యాల : వెలిమినేడు ప్రాథమిక పాఠశాలలో..



తిప్పర్తి : గోదావరిగూడెం పాఠశాలలో..